క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం



మహదేవపూర్: మండల కేంద్రంలో ఎస్టీ కాలనీలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 40 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్న వారికి మందులు అందజేశారు. డాక్టర్ ఇమ్రాన్, హెల్త్ అసిస్టెంట్ రాజరమణయ్య, ఏఎన్ఎం వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

రేపు డివిజనల్ స్థాయి క్రీడలు

కాటారం: కాటారం మండలం మేడిపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 12న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహ విద్యార్థులకు డివిజనల్ స్థాయి క్రీడలు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, క్రీడల కన్వీనర్ రవిశంకర్ తెలిపారు. జిల్లాలోని కాటారం డివిజన్ పరిధిలో గల కాటారం, మహాముత్తారం, మహదేవపూర్, పలిమెల, మల్హర్ మండలాల్లోని 11 ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు అండర్ 14, అండర్ 17 విభాగాల్లో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, క్యారమ్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ సెక్రటరీ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా

కాటారం: కాటారం ఉపసర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాయిని శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీలో సముచిత స్థానం కల్పించకపోవడంతో ప్రభుత్వ పథకాలకు అనర్హులను ఎంపిక చేయడం తీవ్ర మానసిక క్షోభకు గురి చేసినట్లు తెలిపారు. పార్టీ నాయకుల వైఖరితో క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దీంతో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు రాజీనామా పత్రాన్ని పార్టీ ఇన్‌చార్జ్ పంపించనున్నట్లు వివరించారు. తన భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు.

అభివృద్ధిని చూసి చేరిక



ములుగు : అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎస్ఎస్‌తాడ్వాయి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పీఏసీఎస్ డైరెక్టర్ పాలకుర్తి రజితరవీందర్, కాటాపురం బీజేపీ వార్డు సభ్యుడు ముత్యాల సతీష్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే అభ్యర్థి జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి సమక్షంలో కండువా కప్పుకున్నారు. ఏటూరునాగారంను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసి, ఫైర్ స్టేషన్ మంజూరు చేయించి ప్రారంభించామన్నారు. పోరిక గోవింద్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నివాళి



చిట్యాల: మండల కేంద్రానికి చెందిన ముసాపూరి రమేష్ ఇటీవల విద్యాదాఘాతానికి గురై చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. దీంతో మండల కో–ఆప్షన్ సభ్యులు ఎండీ రాజ్‌మహ్మద్, మాజీ సర్పంచ్ కొక్కుల సదానందం తదితరులు రమేష్‌కు నివాళులర్పించారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



కాళేశ్వరం: గుడుంబా, నిందితుడుని చూపుతున్న పోలీసులు

కాటారం: కాటారం మండలం బస్వాపూర్‌లో అక్రమంగా మద్యం, గుడుంబా విక్రయిస్తున్న దుకాణాలు, ఇళ్లపై మంగళవారం ఎక్సైజ్ సీఐ ప్రశాంతి ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఒక దుకాణంలో నిల్వఉన్న ఐదు లీటర్ల గుడుంబా, మూడు క్వాటర్లు, ఆరు బీర్లు స్వాధీనపర్చుకొన్నట్లు సీఐ ప్రశాంతి తెలిపారు. విక్రయానికి పాల్పడుతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు సీఐ పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై గంగాధర్, సిబ్బంది రాంచందర్, కోటేశ్వర్ పాల్గొన్నారు.

బెల్టు దుకాణాలపై పోలీసుల దాడులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో బెల్టుదుకాణాలపై పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో ఎస్సై లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో కాళేశ్వరంలో శనిగరం రమేష్‌రెడ్డి, ములకల రాజిరెడ్డి, రాజబాపుల బెల్టుదుకాణాల్లో దాడులు చేసి రూ.12వేల విలువ గల మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారు. వారిపైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గుడుంబా పట్టివేత..

మల్హర్ మండలం గాదంపల్లికి చెందిన అజ్మీర రాజు 30 లీటర్ల గుడుంబాను ద్విచక్రవాహనంపై తరలిస్తుండగా కాళేశ్వరం చెక్‌పోస్టు వద్ద పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డాడు. పట్టుబడ్డ గుడుంబా, బైక్ విలువ రూ. 34వేలు ఉంటుందని పోలీసులు తెలిపారు. కాగా అతని పై కేసు నమోదు చేసి టూవీలర్ సీజ్ చేశారు. ఏఎస్సై రాజేశం, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ ఉన్నారు.

ముందస్తు బతుకమ్మ వేడుకలు



వేడుకల్లో బతుకమ్మలతో విద్యార్థులు

కాటారం: మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్‌లో మంగళవారం నిర్వహించిన ముందస్తు బతుకమ్మ సంబరాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు స్వయంగా పూలు సేకరించి రంగు రంగుల బతుకమ్మలు పేర్చారు. సంప్రదాయ దుస్తులు ధరించి తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెప్పేలా బతుకమ్మ ఆడారు. బతుకమ్మ ఆట పాటలతో పాఠశాలలో సందడి నెలకొంది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఉత్తమ బతుకమ్మలకు, సాంస్కృతిక కార్యక్రమాల విజేతలకు బహుమతులు అందజేశారు. ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్‌రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషిత పాల్గొన్నారు.

వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సమ్మె శిబిరం వద్ద మాట్లాడుతున్న రవీందర్

ములుగు రూరల్ : మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకుడు రవీందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలో వంట కార్మికులు చేపట్టిన సమ్మె 21వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులు తమ హక్కుల కోసం సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. పెంచిన వేతనాలతో పాటు ఏరియర్స్ కార్మికుల ఖాతాలలో జమచేయాలని అన్నారు. ప్రభుత్వం అల్పాహారం కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా కార్మికులకు వంట గిన్నెలు, గ్యాసు అందించాలని అన్నారు. విద్యార్థులకు మెస్ చార్జీలు రూ.25కు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బండి నర్సయ్య, పైడి బాబు, ముత్యాల రాజు, సామల రమ, గున్నాల రాజకుమారి, ప్రమీల, శోభ, ఫర్వీనా, ఉమాదేవి, లలిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న లక్ష్మణ్‌బాబు తదితరులు

ఎస్ఎస్ తాడ్వాయి : మండల కేంద్రంలోని తాడ్వాయి గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ బంగారు సూర్యనారాయణ (75) సోమవారం రాత్రి మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబాన్ని మంగళవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్‌బాబు పరామర్శించారు.అనంతరం సూర్యనారాయణ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. అలాగే బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే సీతక్క పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడారం జాతర మాజీ చైర్మన్ రేగ నర్సయ్య, కొర్నెబెల్లి శివయ్య, ఏటూరునాగారం జీసీసీ డైరెక్టర్ పులసం పురుషోత్తం, తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షుడు బంగారు సాంబయ్య, మండల ఉపాధ్యక్షుడు చల్ల రజనీకర్‌రెడ్డి, నాయకులు బంగారు శ్రీరాములు, గంట మనోజ్‌రెడ్డి, గట్టు వంశీ, తాటి దిలీప్, నవీన్, నిఖిల్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

ఆశవర్కర్ల సమ్మె విరమణ



వినతిపత్రం అందజేస్తున్న ఆశ కార్యకర్తలు

ములుగు రూరల్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతు సమ్మె చేసిన ఆశ కార్యకర్తలు ఆరోగ్యశాఖ డైరెక్టర్ ఇచ్చిన హామీతో సమ్మె విరమించారు. కమిటీ ఏర్పాటు చేసి పరిష్కార మార్గం చూపుతామని హామీ ఇవ్వడంతో సమ్మె విరమించినట్లు ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండబోయిన రవిగౌడ్, చుంచు మంజుల తెలిపారు. ఈ మేరకు మంగళవారం రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి రవీందర్‌కి ఆశ కార్యకర్తలు సమ్మె విరమణ పత్రాన్ని అందజేశారు. తాము చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపిన వారికి ఆశ కార్యకర్తలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సరిత, ఈశ్వరి, రమాదేవి, జ్యోత్స్న, రజిత తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



సన్మానిస్తున్న జెడ్పీటీసీ గొర్రె సాగర్

చిట్యాల: మండలంలోని దూత్‌పల్లి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ఏఆర్ కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. దీంతో జెడ్పీటీసీ గొర్రె సాగర్, సర్పంచ్ పులి వెంకటేష్ మంగళవారం వారిని సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సాగర్ మాట్లాడుతూ.. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు నన్నబోయిన మహేష్, శ్రీపతి శ్రీకాంత్, ముక్కెర క్రాంతి ఉద్యోగాలకు ఎంపిక కావడం అభినందనీయమని తెలిపారు.

పత్తి పంట పరిశీలన



పత్తి పంటను పరిశీలిస్తున్న మహేష్

మహదేవపూర్: మండలంలోని రాపెల్లికోట గ్రామంలో పత్తి పంటను మండల వ్యవసాయ అధికారి మహేష్ మంగళవారం పరిశీలించారు. పత్తి పంటలో తెల్ల దోమ, పచ్చదోమ ఉధృతిని గమనించినట్లు తెలిపారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని పేర్కొన్నారు. ఆయన వెంట రైతులు ఉన్నారు.

కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

కాటారం: నాయీబ్రాహ్మణ సేవా సంఘం కాటారం డివిజన్ కమిటీని మంగళవారం ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజ్జగిరి సమ్మయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ తెలిపారు. అధ్యక్షుడిగా కొయ్యల రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా చేరాల రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంథని రాజేందర్, ఉపాధ్యక్షుడిగా దామెరకుంట శ్రీకాంత్, కోశాధికారిగా విజ్జగిరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. జిల్లా నాయకులు, పలు మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ వినియోగదారుల సదస్సు

వాజేడు : ఈనెల 12న స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ వినియోగదారుల సదస్సు(కోర్టు)ను చైర్మన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఏఈ అర్షద్‌అహ్మద్ ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన మీటర్లు మార్చడం, ఓల్టేజ్ హెచ్చు, తగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన మీటర్ల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరించుట, సర్వీసు పేరు మార్చుట, వాడకంలో హెచ్చి మొత్తంలో గల బిల్లుల చర్చ, కేటగిరి మార్పు, సర్వీసు రద్దు లాంటి సమస్యలు ఉన్న విద్యుత్ వినియోగదారులు రాతపూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి టీఎస్ఎన్‌పీడీసీ నుంచి చైర్‌పర్సన్ వేణుగోపాలచారి, టెక్నికల్ మెంబర్ తిరుమల రావు, ఫైనాన్స్ మెంబర్ చరణ్‌దాస్, ఇండిపెండెంట్ మెంబర్ నరేందర్ హాజరుఅవుతున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అర్హులకే డబుల్ ‘ఇళ్లు’ కేటాయించాలి



మాట్లాడుతున్న దేవన్

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని, నిరుపేదలకే డబుల్ బెడ్‌రూంలు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దేవన్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో ఎంతోమంది నిరుపేదలు ఉన్నప్పటికీ అర్హులైన నిరుపేదలకు కాకుండా సుమారుగా 150 నుంచి 200 మంది ఇళ్లు ఉన్న యజమానుల దగ్గర నుంచి ఒక రూ.లక్ష 50 వేల నుంచి రూ.రెండు లక్షల వరకు దండుకొని అధికారుల అండదండలతో డబుల్ బెడ్ రూంలను వారికి రాత్రికి రాత్రే కేటాయించారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు రీ వెరిఫికేషన్ చేసి అర్హులైన నిరుపేద కుటుంబీకులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, నాయకులు అంబాల శ్రీను, ఫాజిల్, వెంకీ యాదవ్, నోముల నారాయణ, పృధ్వి, మహేష్ పాల్గొన్నారు.

సమాన హక్కులు కల్పించాలి



శ్రీధర్‌బాబుకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మల్హర్: పేదలకు పంపిణీ చేసిన లావణి పట్టా, సిలింగ్ భూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టా భూముల మాదిరిగా సమాన హక్కులు కల్పించాలని ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు మంగళవారం మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న నిరుపేద రైతులకు బ్యాంకుల రుణం అందడం లేదన్నారు. లావణి పట్టా, సిలింగ్ భూములు సాగు చేస్తున్న నిరుపేద రైతులకు పట్టా భూమితో సమానంగా సమాన హక్కులను కల్పించేలా మేనిఫెస్టో విడుదల చేయాలని శ్రీధర్‌బాబును కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కొండ రాజమ్మ, అయిత రాజిరెడ్డి, కేసారపు చంద్రయ్య, తిరుపతిరావు, సదానందం, అశోక్‌రావు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులు పునఃప్రారంభించాలి

మల్హర్: పదేళ్ల క్రితం నిలిచిపోయిన ఆర్ఎంపీ, పీఎంపీ పారా మెడికల్ శిక్షణ తరగతులను పునఃప్రారంభించాలని, తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చాలని తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు చింతలపల్లి కుమార్ యాదవ్ మంగళవారం మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి రాష్ట్రంలో ఆర్ఎంపీ, పీఎంపీల సేవలను మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ వైఎస్ఆర్ గుర్తించి పారా మెడికల్ శిక్షణ తరగతులను ప్రారంభించినట్లు ఆయన తెలయజేశారు. శిక్షణ తరగతులను ప్రారంభించి, సర్టిఫికేట్లు అందించాలని సీఎం కేసీఆర్‌కు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. పారా మెడికల్ శిక్షణ తరగతును కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చి ఆర్ఎంపీలకు నాయ్యం చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో బండి సుధాకర్, తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



ములుగు: ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సీతక్క



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే ధనసరి సీతక్క

ములుగు : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఏఐసీసీ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క అన్నారు. ఈ మేరకు ములుగు మండలం, పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని వివరించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇచ్చిన ఘనత వైఎస్సార్‌ది అన్నారు. పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రజలు సంతోషాలతో ఉంటారని అన్నారు. టీపీసీసీ సభ్యుడు, మార్కెట్ మాజీ సభ్యుడు మల్లాడి రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు భరత్‌కుమార్, పల్లె జయపాల్‌రెడ్డి, షకీల్, మట్టెవాడ తిరుపతి, పొడాల ఓంకాష్, గంధె శ్రీను, ఎంపీటీసీ సభ్యుడు మావురపు తిరుపతిరెడ్డి, మొగిలి, బోడ రఘు, ఎల్లావుల అశోక్, శంకరయ్య, విజేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే తెలంగాణ రాష్ట్రం

వెంకటాపురం(ఎం) : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మంగళవారం మండలంలోని నల్లగుంటలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. నల్లగుంటకు చెందిన మాజీ జెడ్పీటీసీ పోతుగంటి సదాశివరెడ్డి, మాజీ ఎంపీటీసీ లక్కీ సమ్మయ్య, మాజీ ఉప సర్పంచ్ చుక్క ప్రభాకర్, ఆధ్వర్యంలో సుమారు 250 మంది ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రాంరెడ్డి, చెన్నోజు సూర్యనారాయణ, భగవాన్‌రెడ్డి, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు




వాజేడు: గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై వెంకటేశ్వర్‌రావు

వెంకటాపురం(ఎం) : మండల కేంద్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని స్థానిక ఎస్సై చల్లా రాజు అన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆసెంబ్లీ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు.

వాజేడు : మండల పరిధిలోని బొమ్మనపల్లిలో మంగళవారం స్థానిక ఎస్సై వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో పోలీసులు మాట్లాడుతూ.. సైబర్ నేరాలు పెరుగుతున్న క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో గొడవలు పడ వద్దని, గుడుంబా విక్రయించొద్దని ఆయన సూచించారు.

‘కోడ్’ వచ్చింది.. రంగు పడింది



వాజేడు: ప్రధానమంత్రి ఫొటో బోర్డు తొలగిస్తూ..



వాజేడు: ముఖ్యమంత్రి ఫొటో బోర్డును..



వాజేడు: గద్దెకు తెల్ల రంగు వేస్తున్న సిబ్బంది

- గద్దెలకు రంగులు, పార్టీల జెండాలు, బోర్డుల తొలగింపు

వాజేడు : ఎన్నికల కోడ్ రావడంతో గ్రామపంచాయతీ సిబ్బంది రాజకీయ పార్టీల జెండా గద్దెలకు రంగులు వేయడంతో పాటు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన బోర్డులు, నాయకుల ఫొటోలు, జెండాలను తొలగించే పనిలో పడ్డారు. మంగళవారం మండల కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ఉన్న ఫొటోలకు సంబంధించిన బోర్డులను తొలగించారు. పలు పార్టీలకు సంబంధించిన జెండా గద్దెలకు తెల్లరంగు వేశారు.

వెంకటాపురం(కె) : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ వెంటనే అమల్లోకి వచ్చింది. దీంతో మంగళవారం మండలవ్యాప్తంగా ఆయా పంచాయతీల్లో జీపీ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పంచాయతీల్లోని రాజకీయ పార్టీల జెండాలను ఫ్లెక్సీలను తొలగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ, బీజేపీ తదితర పార్టీల జెండాలు రోడ్లకు ఇరువైపులా ఉన్న బ్యానర్లు, ఫ్లెక్సీలు, విద్యుత్ స్తంభాలకు, చెట్లకు ఏర్పాటు చేసిన వాటిని తొలగించారు. అనంతరం తొలగించిన ఫ్లెక్సీలు, జెండాలను గ్రామ పంచాయతీ కార్యాలయాలకు తరలించారు.



వెంకటాపురం(కె): జెండాలు తొలగిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

చిట్యాల: మండల కేంద్రానికి చెందిన ముసాపూరి రమేష్ (38) ఇటీవల విద్యాదాఘాతానికి గురై వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన రమేష్ వారం రోజుల క్రితం తన ఇంటిపై నుంచి ఇనుప పైపు కిందికి దించుతుండగా 33/11కేవి తీగలకు ప్రమాదవశాత్తు తగలడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అనంతరం అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. రమేష్ భార్య రమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. రమేష్‌కు భార్య, కుమారుడు ఉన్నారు. ఇదిలా ఉండగా.. ముసాపూరి రమేష్ మృతదేహం వద్ద మండల కో–ఆప్షన్ సభ్యులు ఎండీ రాజ్‌మహ్మద్, మాజీ సర్పంచ్ కొక్కుల సదానందం తదితరులు నివాళులర్పించారు.

క్లుప్తంగా

కార్మికుల భిక్షాటన



మహదేవపూర్: ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని రిలే నిరహార దీక్ష చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు మంగళవారం భిక్షాటన చేస్తూ నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

చేప పిల్లల పంపిణీ



మల్హర్: మండల వ్యాప్తంగా మత్స్య శాఖ ఆధ్వర్యంలో 10 లక్షల చేప పిల్లల పంపిణీ చేశారు. ఎడ్లపల్లి, వల్లెకుంట, దుబ్బపేట, పెదతూండ్ల, తాడిచర్ల, మల్లారం గ్రామంలో చేప పిల్లలను మత్స్య శాఖ ఏడీ అవినాష్, ఎంపీపీ మల్హల్ రావు మంగళవారం మత్స్యకారులకు ఉచితంగా అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ నరిసింహామూర్తి, కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, మహేందర్, సారయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతి

టేకుమట్ల(గోరికొత్తపల్లి): గోరికొత్తపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు అత్యధిక జీపీఏ సాధించిన విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి రూ.5000 చొప్పున బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో అందించారు. రేగొండ జెడ్పీటీసీ సాయిని ముత్యం తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా 25 అందజేసినట్లు తెలిపారు. అలాగే జర్నలిస్టుల సంక్షేమానికి రూ.30 నగదు అందించిన జెడ్పీటీసీ దంపతులను గండ్ర జ్యోతి అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మటిక సంతోష్, స్థానిక సర్పంచ్ సూదబోయిన రజిత, ఎంపీటీసీ హమీద్, మండల నాయకులు పాతపెల్లి సంతోష్, తిరుపతిరావు, గండ్ర యువసేనా మండల అధ్యక్షులు సూదబోయిన సుమన్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



వాజేడు : మండల పరిధిలోని పాయబాటలు గ్రామం వద్ద జాతీయ రహదారిపై స్థానిక ఎస్సై వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. జాతీయ రహదారిపై వచ్చి వెళ్లే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు అందులో ప్రయాణికులు తీసుకువెళ్తున్న బ్యాగులను సైతం సోదాలు చేశారు.

నియామకం

ఎస్ఎస్ తాడ్వాయి : బీజేపీ మండల ఉపాధ్యక్షుడిగా అలేటి జయపాల్‌రెడ్డిని పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి మంగళవారం నియమించారు. ఈ సందర్భంగా జయపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. మండల నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ముందుకెళ్తానని అన్నారు. తనపై నమ్మకంతో మండల ఉపాధ్యక్షుడిగా నియమించిన జిల్లా అధ్యక్షుడు, బీజేపీ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీరా ప్రహ్లాద్, మల్లెల రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

బైక్ ర్యాలీ



వాజేడు : ఏజెన్సీ ప్రాంతంలో జీఓ 3ను చట్టం చేయాలని కోరుతూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం రిజర్వేషన్‌తో ఆదివాసీలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.

మట్టి సేకరణ

కన్నాయిగూడెం : అమృత్ వాటిక నిర్మాణానికి మట్టి సేకరణ చేపట్టడం గొప్పదని బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధికార ప్రతినిధి తాటి కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా గూర్రేవులలో మట్టి సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలో నిర్మిస్తున్న అమృత్ వాటికకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ గ్రామంలోని పవిత్ర ప్రదేశం నుంచి మట్టిని సేకరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కావిరి సంతోష్, మహిళా అధ్యక్షురాలు చిడెం సంగీత, ఆకుతోట దుర్గ ప్రసాద్, కోరుకొప్పుల దీపక్‌రాజు ,శంకరయ్య, చంద మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పంటల సర్వే పూర్తి

- జిల్లాలో 2,30,787 ఎకరాల్లో పంటల సాగు
- పెరిగిన వరి.. తగ్గిన పత్తి సాగు



గణపురం మండలంలోని ధర్మారావుపేటలో సాగైన వరి

భూపాలపల్లి రూరల్: నాలుగు నెలలుగా వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని పంటల సాగు వివరాలు సేకరించేందుకు చేపట్టిన సర్వే ముగిసింది. ఏయే పంటలు పండిస్తున్నారు, దేనిని ఆధారంగా చేసుకొని సాగు చేస్తున్నారు.. తదితర సమగ్ర వివరాలన్ని సేకరించారు. భవిష్యత్‌లో నష్టాలను అధిగమించి సాగులో ఇబ్బందులు తలెత్తకుండా చేసేందుకు నీటి పారుదల, విద్యుత్ శాఖల సమన్వయంతో చేపట్టిన సర్వేలో ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం వినిగియోగించారు.

సాగు నీటి పథకాల ద్వారా 1,66366 ఎకరాలు..

జిల్లాలో 2,30,787ఎకరాల్లో సాగుకాగా, 1.66366 ఎకరాలు సాగు నీటి పథకాల ద్వారా సాగవుతున్నాయి. అందులో 48190 ఎకరాలు బోర్లుబావుల కింద, 44020 ఎకరాలు ఎస్సారెస్పీ కాలువ ద్వారా, 74156 ఎకరాలు చెరువుల ద్వారా సాగు అవుతున్నట్లు అధికారులు తెలిపారు.

పెరిగిన వరి..

ఈఏడాది జిల్లాలో వరి సాగు పెరిగింది. పంటలకు సరిపోను విద్యుత్ సరఫరా, సమృద్ధిగా నీటి లభ్యతతో వరి సాగు పెరుగుతూ వస్తోంది. అయితే గతేడాది 101600 ఎకరాల్లో వరి సాగు చేయగా ఈ ఏడాది 1,10593 ఎకరాల్లో సాగు చేశారు. గతేడాది 118600 ఎకరాల్లోపత్తి సాగు చేయగా, ఈ ఏడాది 90810 ఎకరాల్లో సాగు చేశారు. 27790 ఎకరాల పత్తి సాగు తగ్గింది. పత్తి 90810, మొక్కజొన్న 93, జనపనారా 02, నువ్వులు 05, సోయచిక్కుడు 06, మినుములు 11, ఉలువలు 10, పెసరు 116, కందులు 56ఎకరాలు, స్వీట్‌కార్న్ 15 గుంటలను ఈ సంవత్సరం సాగు చేశారు.

పంటల వివరాలు సేకరించాం..



జిల్లాలో పంటల సాగు వివరాలు పూర్తి స్థాయిలో అధికారులు యాప్ ద్వారా సేకరించారు. దీంతో పంటల కొనుగోలులో రైతులకు ఉపయోగంగా ఉంటుంది. పంట నష్టం అంచనా వేయడం, నేల స్వభావం, తదితర అంశాలపై రైతులకు, అధికారులకు పూర్తి స్థాయిలో అవగాహన ఉంటుంది.

\- విజయ్‌భాస్కర్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి

పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం..



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

భూపాలపల్లి రూరల్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మంగళవారం భూపాలపల్లి మండలంలోని చత్తిరిప్పలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన సుమారుగా 150 మందికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తను నియోజకవర్గంలో సేవ చేశాను తప్పా రాజకీయం చేయలేదన్నారు. తుక్కుగూడలో నిర్వహించిన విజయభేరి సభలో ఆరు గ్యారెంటీ పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే వందరోజుల్లో అమలు చేస్తామన్నారు. టీపీసీసీ సభ్యులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పోరిక సమ్మయ్య నాయక్, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు బండి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి కోడూరి రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు జీడి రాజు, కొర్ర శేఖర్, సర్పంచ్ నగవత్ సుమన్, నాయకులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



కాటారం: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కాటారం: ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు పాటించాలని వైద్యురాలు వందన సూచించారు. మండలంలోని రేగులగూడెంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో పలు వ్యాధులతో బాధపడుతున్న రోగులను గుర్తించి మందులు పంపిణీ చేశారు. గర్భిణులు వైద్యుల సూచనలు పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసూతి చేయించుకోవాలని తెలిపారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో ముఖ్యం అని, ఎక్కడ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తూ నిల్వ ఉన్న నీటిని తొలిగించుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రజిని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మహదేవపూర్: వైద్య శిబిరంలో వైద్యులు, ప్రజలు

మహదేవపూర్: మండలంలోని అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రమోద్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలోనికి మహదేవపూర్, పలిమెల మండలాల నుంచి ప్రజలు వచ్చారు. వారికి వైద్యసిబ్బంది పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విలాస్‌రావు, డాక్టర్ జగదీష్, రఘురాం, విజయ్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ మషుక్‌అలీ, సత్యనారాయణ, ఎఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సునీల్‌రెడ్డి

మల్హర్: మండలంలోని చిన్నతూండ్ల గ్రామానికి చెందిన సుదర్శన్, లక్ష్మిలతో పాటు 30 మంది మహిళలు మంగళవారం బీజేపీలో చేరారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి మంథనిలోని తన నివాస గృహంలో కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్‌రావు, మండల అధ్యక్షుడు ముడతనపల్లి ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి పోతారవేణి క్రాంతికుమార్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు సమ్మయ్య, సీయర్ నాయకులు రాయమల్లు, రాజు, మల్లికార్జున్, తిరుపతి పాల్గొన్నారు.

బీఎస్పీలోకి రమేష్



కండువా కప్పుతున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

మహాముత్తారం: టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యనిర్వహణ మాజీ కార్యదర్శి, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు అట్టెం రమేష్‌ముదిరాజ్ సోమవారం రాత్రి బీఎస్పీలో చేరారు. ఆయనకు హైదరాబాద్‌లో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రమేష్‌ముదిరాజ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 60శాతం ఉన్న బీసీ కులాలను రాజకీయంగా అనుగదొక్కుతున్న బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా బొందపెట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజక వర్గ అధ్యక్షులు రామిల్ల రాకేష్, నాయకులు కందుగుల రాజన్న, దేవునూర్ సంపత్, చంద్రశేకర్, రమేష్, రామగిరిరాజు,గద్దల స్రవంతి శంకర్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల నిరసన

ఎస్ఎస్ తాడ్వాయి : ఉపాధ్యాయులకు 15 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. 5శాతం మధ్యంతర భృతి ప్రకటనకు నిరసనగా తాడ్వాయి ఆశ్రమ పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు నిరాశపడే విధంగా కేవలం 5 శాతం మధ్యంతర భృతి ప్రకటించడంతో పాటు, కనీసం సంఘాల సంప్రదింపులు లేకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం ఉపాధ్యాయులు, ఉద్యోగులను కలవరానికి గురిచేస్తోందన్నారు. ప్రభుత్వం 3 డీఏలను కరువు భత్యం రూపంలో 10 శాతం ప్రకటన చేయాల్సి ఉండగా, ప్రభుత్వం పునరాలోచన చేసి 15 శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాపారావు, నాయకులు ఈసం బుచ్చయ్య, రూప్‌సింగ్, గొంది రాంచందర్, రవీందర్, పాపారావు, నాగమణి, సీతమ్మ, చంద్రకళ, స్వరూప, విజయ, జ్యోతి, లక్ష్మి, వనిత, పాల్గొన్నారు.

పౌష్టికాహారం తప్పనిసరి



అంగన్‌వాడీ టీచర్‌ను సన్మానిస్తున్న సీడీపీఓ

కాటారం: గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషక విలువలతో కూడిన ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ రాధిక సూచించారు. కాటారం మండలం గంగారం సెక్టార్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణమాసంలో భాగంగా పోషకాహార కార్యక్రమం నిర్వహించారు. కూరగాయలు, ఆకుకూరలు, చిరుధాన్యాలు, కోడిగుడ్లు, తదితర పోషకాలతో ప్రదర్శన నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, గర్భిణీలకు సీమంతాలు జరిపించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ.. స్థానికంగా లభించే కూరగాయలు, చిరుధాన్యాలు, ఆకుకూరల్లో అనేక పోషకాలు ఉంటాయని వాటిని క్రమం తప్పకుండా తినాలని పేర్కొన్నారు. రక్తహీనత తగ్గించి సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయడంలో పోషకాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు సరైన పోషకాలు తీసుకుంటేనే తమ పిల్లలు పూర్తి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టిసే ఎంతో శ్రేయస్కరం అని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్‌ను అధికారులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెప్పెల దేవేందర్‌రెడ్డి, సూపర్‌వైజర్ వీణ, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

అర్హులందరికీ 'దళితబంధు' ఇవ్వాలి



మాట్లాడుతున్న రాజయ్య

మహాముత్తారం: అర్హులందరికీ దళితబంధు పథకం వర్తింపజేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పుల్యాల రాజయ్య అన్నారు. మంగళవారం మండలంలోని యామన్‌పల్లి ప్రధాన కూడలివద్ద దళిత మహిళలతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. అర్హులైన దళిత మహిళలకు కేటాయించకుండా అనర్హులకు కేటాయించారని ఆరోపించారు. అర్హులైన ఎస్సీ మాదిగలకు దళితబంధు ఇవ్వకుండా అధికార పార్టీ నాయకులు అధికారులతో కుమ్మక్కై అనర్హులకు కేటాయించారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు అర్హులకు కేటాయించాలని కోరారు.

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



రాస్తారోకో చేస్తున్న ఎమ్మెల్యే వీరయ్య, ఆశ వర్కర్లు

వెంకటాపురం(కె) : ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య అన్నారు. మంగళవారం ఆయన మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు చేపట్టిన సమ్మె శిబిరాన్ని వీరయ్య సందర్శించారు. అనంతరం ఆశ వర్కర్లతో కలిసి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఆశవర్కర్ల సమ్మెకు పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వెంకటాపురం పీఏసీఎస్ చైర్మన్ చిడెం మోహనరావు, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, ఎంపీటీసీ గార్లపాటి రవి, సీఐటీయూ మండల కార్యదర్శి కట్ల నర్సింహాచారి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అభినందన



గురుకుల విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ భిక్షపతి



ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులను..

చిట్యాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోని విద్యార్థులు వివిధ క్రీడ రంగంలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చారు. దీంతో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మంగళవారం విద్యార్థులను అభినందించారు. జోనల్ స్థాయి నుంచి జిల్లా స్థాయిలో వాలీబాల్‌లో శశివర్ధన్, తయ్యూబ్, జశ్వంత్, అథ్లేటిక్స్‌లో సాయిచరణ్, శశికిరణ్ ప్రతిభ కబర్చిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు రఘుపతి, ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే గురుకుల పాఠశాల విద్యార్థినులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో, సింధు, ఇందు, కల్యాణి, కృపా, ఎస్.సంజన, ప్రశాంతి, తులసి, శివాని ప్రవళిక అథ్లేటిక్స్‌లో బి.కృష్ణవేణి,లు ఉమ్మడి జిల్లా స్థాయిలో అంత్యంత ప్రతిభ కనబరిచి బంగారు, వెండి పథకాలను సాధించినందుకు పాఠశాల పిన్సిపాల్ భిక్షపతి , వైస్ పిన్సిపాల్ సత్యం అభినందరించారు.

అసాంఘిక శక్తులతో జాగ్రత్తగా ఉండాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై అశోక్

వెంకటాపురం(కె) : అసాంఘిక శక్తులతో అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అశోక్ అన్నారు. మండల పరిధిలోని మల్లాపురంలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సివిల్ పోలీసులతో కలిసి మంగళవారం కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తనన్నారు. గ్రామంలోని అపరిచిత వ్యక్తులు ఎవరైనా వస్తే వారి సమాచారాన్ని పోలీసులుకు అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సివిల్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఉన్నారు.

పట్టపగలే ఇంట్లో చోరీ

ఏటూరునాగారం : మండలంలోని శంకరాజుపల్లి గ్రామంలో పట్టపగలే దొంగలు ఇంట్లో చొరబడి బీభత్సం సృష్టించిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన ఆత్కూరి రాంబాబు అనే రైతు తన అవసర నిమిత్తం ఏటూరునాగారం గ్రామానికి రాగా తన భార్య కూతురు చేను దగ్గరికి వెళ్లారు. విషయాన్ని గమనించిన కొంతమంది దొంగలు ఇంట్లో చొరబడి రూ. 7800ల నగదు, 25 తులాల వెండి పట్టీలు దొంగలించారు. అయితే ఇద్దరు వ్యక్తులు మాస్కులు కట్టుకొని ఇంటిలో చొరబడ్డట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అంతేకాకుండా కత్తి చూపించి బెదిరించారన్నారు. విషయాన్ని గమనించిన రైతు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చీరల పంపిణీ సక్రమంగా కొనసాగించాలి

కాటారం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఎలాంటి అవాంతరాలు లేకుండా కొనసాగేలా చూడాలని తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ శంకర్‌నాయక్ సూచించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం రేషన్‌డీలర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సీసీలతో సమావేశం నిర్వహించారు. మండలంలోని 24 గ్రామపంచాయతీలకు 14వేల చీరలను కేటాయించినట్లు అధికారులు తెలిపారు. నేడు (బుధవారం) నుంచి గ్రామాల్లో చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి మహిళకు బతుకమ్మ కానుక అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఉపేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు, రేషన్ డీలర్లు, సీసీలు పాల్గొన్నారు.

'అర్హులకు అందని సంక్షేమ పథకాలు'



సమావేశంలో మాట్లాడుతున్న యాదగిరి

మంగపేట : మండలంలో అర్హులైన పేదలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందడంలేదని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు పల్లికొండ యాదగిరి ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి, దళిత బంధు పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందడం లేదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు వారికి ఇష్టం వచ్చిన వారికి, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఇస్తున్నారని ఆరోపించారు. ఆయా పథకాల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పి ప్రజలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. దరఖాస్తు చేసుకున్న పేదలను కాదని వారికి ఇష్టమైన వారికి మంజూరు చేసే నాయకులు ప్రజలకు ఎందుకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారని ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. సమావేశంలో కాంతారావు, వెంకటేశ్వర్లు, తిరుపతి, జయరాజ్, రాజారత్నం, సంపత్, హరికృష్ణ, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు గొడుగుల పంపిణీ



గొడుగులు పంపిణీ చేస్తున్న నాయకులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో సర్పంచ్ వసంత మోహన్‌రెడ్డిలు చిరువ్యాపారస్తులకు మంగళవారం గొడుగులను పంపిణీ చేశారు. పెద్దపల్లి జెడ్పీచైర్‌పర్సన్ పుట్ట మధుకర్ ఆదేశాలతో పంపిణీ చేసినట్లు తెలిపారు. వారి వెంట ఎంపీటీసీ మమత, నగునూరి రమేష్, దేవస్థానం ధర్మకర్త రాంరెడ్డి, మాజీ ధర్మకర్త ఓగేష్, సురేష్, రేవెల్లి రాకేష్, జమీల్, ఇమ్రాన్, రాజయ్య, సంతోష్, సతీష్ పాల్గొన్నారు.